# ఇచ్చుకో..ఎన్ఏ చేయించుకో..?

(మొదటి పేజీ తరువాయి ) :

**ఆ అధికారి కనుసైగల్లో ఆ కార్యాలయం :**
ఆ కార్యాలయంలో ఎన్ఏకు సంబంధించి పనులు జరగాలంటే ఆ అధికారిని కలిస్తే పనులు జరుగుతాయి. లేకపోతే ఇరుకున పడ్డట్టేనని పలువురు ఆరోపిస్తున్నారు. ఆ అధికారిని కలిసి ఆయనకు కావాల్సిన ముడుపులను అప్పజెప్పితే రికార్డులు ఎలా ఉన్నాయో ఏంటన్న సంగతి పక్కనపెట్టి దరఖాస్తుల యొక్క దరఖాస్తు ఫారం ముందుకు పంపించి ఆ కార్యాలయంలోని అధికారులను సర్దిచెబుతూ పనులు చేయిస్తారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ అధికారి కను సైగల్లో ఎన్ఏలు జరుగుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. ఎన్ఏ కోసం ఆయనను ఆశ్రయిస్తే ఓ లెక్క ఆశ్రయించకపోతే మరో లెక్క అన్నట్లు ఇచ్చిన వారికి పనులు చేయిస్తూ ఇవ్వని వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదైతేనేం ఆ కార్యాలయంలో పనులు జరగాలంటే ఆయనను కలవాల్సిందేనని ఆయనకు ముడుపు వప్పు చెప్పుకోవాలని బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

**ఇచ్చుకో..ఎన్ఏ పుచ్చుకో.. :** ప్రభుత్వ నిబంధన ప్రకారం ఎన్ఏ కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత 90రోజుల సమయం ఉంటుంది. ఈ 90రోజుల కాల వ్యవధిలో దరఖాస్తుదారుని యొక్క వివరాలను రికార్డులు పరిశీలించి అనంతరం ఆ వ్యక్తికి ఎన్ఏ మంజూరు చేయాల్సిన నిబంధనలు ఉంటాయి. కానీ ఆ ప్రభుత్వ కార్యాలయంలోని ఆ అధికారిని కలిసి ఆయనకు కావాల్సిన ముడుపు అప్ప చెబితే ఇట్టే క్షణాల్లో పనులు జరుగుతాయన్న సమాచారం బలంగా వినిపిస్తుంది. ఎన్ఏ కావాలంటే ఇక్కడ ముడుపులు ఇచ్చుకో ఎన్ఏ పుచ్చుకో అన్న ఆరోపణ బహిరంగంగా వినిపిస్తుంది.

**రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తప్పని తిప్పలు :**
నేటి సమాజంలో వ్యాపారాలలో అన్నింటికంటే రియల్ఎస్టేట్ వ్యాపారం బాగుంటదనే ఉద్దేశ్యంతో చాలామంది వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారంపై మక్కువ చూపుతూ రూ.కోట్లలో రియల్ఎస్టేట్ వ్యాపారంలో డబ్బులు పెట్టుబడులు పెడుతున్నారు. వ్యవసాయ భూములను కొనుగోలు చేయాలంటే ముందుగా వ్యవసాయేతర భూమిగా మార్చిన తర్వాత రిజిస్టర్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఆ తరువాత ప్లాట్లు వేసుకుని వ్యాపారం చేస్తుంటారు. కానీ ఆ వ్యాపారస్తులకు ఎన్ఏ కావాలంటే రోజుల తరబడి సమయం గడిస్తే వారు పెట్టుబడి కోట్లలో పెట్టిన డబ్బులకు వ్యాపారం త్వరగా చేసుకోకపోతే వారు పెట్టిన డబ్బులకు లాభాలు రాకుండ నష్టం వాటిల్లుతుందనే ఉద్దేశ్యంతో ఎన్ఏ కోసం ఆ అధికారి అడిగినంతగడికి ముడుపులిచ్చి తప్పని పరిస్థితిలో వారు పనులను చేసుకుంటున్నట్లు రియల్ఎస్టేట్ వ్యాపారస్తుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదైతేనేం ఇలాంటి అధికారులపై పైస్థాయి అధికారులు చొరవ తీసుకుని చర్యలు తీసుకుంటారా..లేదా వేచి చూడాలి..!

## జన్మ..తల్లిది.. పునర్జన్మ..వైద్యుడిది..!

(మొదటి పేజీ తరువాయి ) :

వాటికి అనుగుణంగానే వైద్యులు అందించే సేవల విషయంలో కూడా అత్యాధునిక వైద్య పద్దతులు అందుబాటులోకి వచ్చాయి.. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు వైద్యం విషయంలో ఎంతో ప్రాముఖ్యత ప్రాధాన్యతపెరిగింది.. కోవిడ్ తరువాత ఏ వ్యక్తి ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి.. అనే అంశాలపై కూడా ప్రతి ఒక్కరిలోనూమార్పులను తీసుకు వచ్చింది.. అయితే నేడు ఎంతో మంది వైద్యులు చిన్ననాటి నుంచి నమ్ముకున్న వృత్తినే గౌరవిస్తూపేదలకు వైద్య సేవలను అందిస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి..మనం ఆరోగ్య సమస్యల గురించి బాధపడుతుంటాం.. దీని గురించి ఎన్నో ఆలోచిస్తాం.. ఇలాంటి సమయంలో వైద్యులుమనకి ధైర్యం చెప్పడమే కాకుండా ఆ సమస్యల నుంచి బయటపడేలా చేస్తారు.. ఇందుకోసం మనం ముందుగా మనసమస్య ఏమిటీ అనేది పూర్తిగా వైద్యునికి చెప్పాల్సి ఉంటుంది.. మరో ముఖ్య విషయం ఏమిటంటే వైద్యుల దగ్గర ఎప్పుడు
కూడా రోగం గురించి నిజమే చెప్పాలి..అబద్దం చెప్పకూడదు.. దీని వల్ల మన అనారోగ్యాన్ని మనమే తెచ్చుకున్నవారమవుతాం..దీనికి వైద్యులు పరిష్కార మార్గం చూపుతారు.. రోగం నయం చేస్తారు.. అందుకే వైద్యులు దేవుళ్లతో సమానం..వారికి గౌరవించుకోవడం మనందరి బాధ్యత..

## ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ

**– 8018 మంది ఫించన్ లబ్ధిదారులకు రూ.5కోట్లకు పైగా నగదు నేడు పంపిణీ...**

**వెల్దుర్తి,జూన్30,ప్రభాతవార్త**

ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అన్నారు.స్థానిక తెదేపా కార్యాలయంలో ఆదివారం ఆయన తెదేపా నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు.జూలై1న అమరాతిలోని తాడేపల్లి మండలం పెనుమాకలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లాంఛనంగా ప్రారంభించనున్నారన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్టు అధికారం చేపట్టిన తొలి నెలలోనే పెంచిన వెయ్యి రుపాయలు కలిపి రూ.4వేలు,అదేవిధంగా ఏప్రిల్,మే,జూన్‌తో 3నెలల బకాయిలు మొత్తం రూ.7వేలు ఫించన్‌దారులకు అందించేందుకు తెదేపా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు.వెల్దుర్తి మండలంలో 8018 మంది ఫించన్ లబ్దిదారులకు రూ.5కోట్లకు పైగా నగదును వారి ఇంటి వద్దకు సచివాలయం ఉద్యోగుల సమన్వయంతో పార్టీ నాయకులు,కార్యకర్తలు వెళ్లి సోమవారం ఇవ్వనున్నామన్నారు.ఫించన్‌దారులు ఎవరు సచివాలయాలకు రావద్దని వారి ఇంటి వద్దకే ఫించన్‌లు పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,నాయకులు వీరభద్రుడు,రామక్రిష్ణఆచారి, మెకానిక్ నారాయణగౌడ్,కలుగోట్ల రామక్రిష్ణ,శ్రీనివాసులు,రాఘవేంద్రగౌడ్,పవన్ పాల్గొన్నారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేంతవరకు పోరాటం

**– ఏపీ రజక సంఘం**



**నంద్యాల టెక్కె, జూన్ 30, ప్రభాతవార్త:**
ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ, సామాజికంగా అన్ని రంగాలల్లో వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేంతవరకు పోరాటం కొనసాగిస్తామని ఏపీ రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలవకొండ మద్దిలేటి ప్రకటించారు. రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనగర్ రాము ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం రెవెన్యూ క్వార్టర్స్‌లోని కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మద్దిలేటి మాట్లాడుతూ రజకులు దేశంలో ఆర్టికల్ 14ఎ ప్రకారం ఒకే వృత్తిపై ఆధారపడి జీవించే వారందరికి దేశమంతటా ఒకే రిజర్వేషన్ ఉండాలని భారత రాజ్యాంగంలో ఉందని, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీ జాబితాలో కొనసాగుతున్నారని తెలిపారు. కాని ఆంధ్రప్రదేశ్‌లో రజకులు మాత్రం బీసీలుగా ఉంటూ దుర్భర జీవితాలను గడుపుతున్నారని, స్వాతంత్ర్య వచ్చి 76 సంవత్సరాలు దాటినా రజకులు కుల వివక్షతకు గురవుతూ వెట్టి చాకిరి చేస్తూ బానిసలుగా బ్రతుకుతున్నారన్నారు. 2016లో జరిగిన అసెంబ్లీ సమావేశంలో గవర్నరు ప్రసంగంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చెప్పడం జరిగిందని అలాగే 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రజకులను ఖచ్చితంగా ఎస్సీ జాబితాలో చేరుస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రజకుల స్థితిగతులపై అధ్యయనం చేసి కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న మేరకు శాసనసభలో తీర్మానం చేసి పార్లమెంటుకు నివేదికను పంపి ఎస్సీ జాబితాకు చట్టబద్ధత కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు మద్దయ్య, జిల్లా నాయకులు నాగరాజు, శ్రీనివాసులు, అంజి, నరసింహులు, సురేంద్ర, నాగశేషు, శివుడు, నాగేశ్వరరావు, వేంపెంట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల బదిలీల విషయంలో అప్పటి ముఖ్యకార్యదర్శిపై విచారణ చేపట్టాలి

**నందికొట్కూరు,జూన్ 30,ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో ఉపాధ్యాయుల బదిలీలు అక్రమంగా చేసిన అప్పటి పాఠశాల ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌పై నూతన ప్రభుత్వం జ్యుడిషియల్ విచారణ జరిపించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కర్నూలు జిల్లా ఉపాధ్యాక్షులు గాదె రోషన్న డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు ఎంతో పారదర్శకంగా జరగాల్సిన బదిలీలు అంగట్లో సరుకులాగా వేలం వేసినట్టు ఒక్కొక్క ఉపాధ్యాయుడు నుంచి రూ.అయిదు లక్షల నుండి ఆరు లక్షల వరకు లంచాలు తీసుకొని అక్రమ బదిలీలకు కారకులైన అధికారుల పైన ఉపాధ్యాయ సంఘాల నాయకులపైన జ్యుడిషియల్ విచారణ చేపట్టాలని ఆయన తెలిపారు. అలాగే అక్రమ బదిలీలను ప్రోత్సాహించిన ఉపాధ్యాయ సంఘాల గుర్తింపును రద్దు చేస్తూ ఇందుకు కారకులైన ఉన్నతాధికారులపైన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని కోరారు. 2400 మంది ఉపాధ్యాయుల దగ్గర లక్షల రూపాయలు లంచాలు తీసుకోవడంతో దాదాపు రూ.100 కోటు కుంభకోణం జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయని ఇందులో ప్రతి అధికారిని భాధ్యున్ని చేస్తూ చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ముఖ్యకార్యదర్శిగా పనిచేసిన ప్రవీణ్‌ప్రకాష్ సచివాలయంలోనే ఈ తతంగం కొనసాగించిన అతనిపై విచారణ జరిపించి భాధ్యున్ని చేయాలన్నారు. ముఖ్యకార్యదర్శి హోదాలో రాష్ట్రంలోని ఉపాధ్యాయులను వేధించి ధుర్భాషలాడి ఎన్నో అవమానాలకు గురి చేశాడని ఆయన ఆరోపింఛారు. గతంలో ఎన్నడు లేని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అక్రమాలు జరిగాయాని ఆయన అధికారులపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే విచారణ చేపట్టాలని డిటియఫ్ నాయకులు ఇమ్మానియేల్, ప్రభాకర్ డిమాండ్ చేశారు.

## పెంచిన పెన్షన్ కార్యక్రమంలో ప్రతిగ్రామ నాయకుడు పాల్గొనాలి

**కొలిమిగుండ్ల, జూన్ 30, ప్రభావార్త:** కొలిమిగుండ్లమండల పరిధిలోని అన్నిగ్రామాల్లో సోమవారం 6 గంటలకు కూటమి ప్రభుత్వపెంచిన పెన్షన్ పంపిణి కార్యక్రమంలో ప్రతి గ్రామంలోని కూటమి నాయకులు పాల్గొని రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెన్షన్ పెంచి కూటమి ప్రకటించిన మేరకు మరియు ఏప్రిల్, మే,జూన్ మూడు నెలలు ప్రతినెల రూ.1000ల చొప్పున మొత్తం రూ.7 వేలు పంపిణి చేస్తున్న సందర్భంగా ప్రతి గ్రామంలోని కూటమి నాయకులు పాల్గొని పంపిణి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కూటమి అదిష్టానం మేరకు మంత్రి బీసి జనార్థన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో కూటమి నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాలు నాయక్

**కర్నూలు హాస్పిటల్, జూన్ 30, ప్రభాతవార్త:** ఏపీ మెడికల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాలు నాయక్‌ను ఎన్నుకోవడం జరిగిందని, రాష్ట్ర కార్యదర్శిగా అబ్రహం,రాష్ట్ర ఈసి మెంబర్‌గా సురేష్, ఖాజామొద్దీన్‌లు ఎన్నికైన సందర్భంగా కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల మెడికల్ ఎంప్లాయిస్,యూనియన్ సభ్యులు, యూనియన్ నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అంటే ఒక క్లాస్ ఫోర్త్ ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమే కాదు యూనియన్‌లో స్టాఫ్ నర్సులు, హెడ్ నర్సులు, క్లాస్ త్రీ,జూనియర్ అసిస్టెంట్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లు, డాక్టరు అన్ని కేటగిరి ఉద్యోగస్థులు మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్‌లో మెంబర్‌షిఫ్ తీసుకోవచ్చన్నారు. అలాగే ఉద్యోగ సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకువస్తే యూనియర్ ద్వారా సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో హరిచంద్రనాయుడు, నరసింహులు, శశిరెడ్డి, రమేష్, ఉరుకుందయ్య, మల్లికార్జున, రంజిత్, రాజు, కె లోకేష్, సుశీలమ్మ, సుగుణమ్మ, భాగ్యమ్మ, మంగమ్మ, గీతా కళ్యాణి, సావిత్రమ్మ, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చెందడం సర్వసాధారణం



**బేతంచెర్ల, జూన్ 30, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చెందడమనేది సర్వసాధారణమని అయితే విధి నిర్వహణలో చేసిన సేవలే వారి ఉద్యోగ ధర్మానికి చిహ్నాలుగా నిలుస్తాయని సీఐ ప్రీతమ్‌రెడ్డి, ఎస్ఐ శివశంకర్ నాయక్‌లు అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ కరీముల్లా బేగ్ పదవీ విరమణ చెందడంతో పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన విధి నిర్వహణలో చేసిన పనులను ప్రశంసించడం జరిగింది. విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ముందుగా పోలీసులు, ప్రజలు దుశ్శాలువలు, పూలమాలలతో ఎస్ఐని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం

**– క్రమశిక్షణ పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు – సీఐ గంటా సుబ్బారావు**

**బనగానపల్లెరూరల్, జూన్ 30, ప్రభాతవార్త:** ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని బనగానపల్లె అర్బన్ సీఐ గంటా సుబ్బారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక కరెంట్ ఆఫీస్ సమీపంలో నూతనంగా జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ కరాటే శిక్షణ కేంద్రాన్ని సీఐ గంటా సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె అర్బన్ సీఐ గంటా సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.ప్రతాప్ కుమార్, కళ్యాణ్ బాబు, సూర్యవంశీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ గంటా సుబ్బారావు మాట్లాడుతూ తమ పిల్లల చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయని పట్టుదల, క్రమశిక్షణతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం సాధ్యమవుతుందన్నారు. అదే విధంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దగ్గర ఉన్న ఐఏఎస్ అధికారి కృష్ణమోహన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ మాస్టర్, సాధక్ మాస్టర్, కళ్యాణ్‌బాబు, తమీమ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువులను వాడి భూసారాన్ని పెంచుకోండి

**కోవెలకుంట్ల, జూన్ 30,ప్రభాతవార్త**

రైతులు తమ పొలాలకు రసాయ ఎరువులు అదిక మోతాదులో వాడటము వల్ల భూమిలో సారము రసించి పోయి పంట దిగుబడులు తగ్గుతున్నాయిన అందుకే రైతులు సేంద్రీయ ఎరువులు వాడితే అదిక దిగుబడి రావడముతో పాటు భూమిలో సారము పెరగుతుందని నవబారత్ ఫెటిలైజర్స్ ఫిల్డు అఫీసరు సుదర్శనాచారి చెప్పారు. అదివారము కోవెలకుంట్ల మండలోలని వివిద గ్రామాల్లో సేంద్రియ ఎరవుల వాడకము వాటిని ప్రయోజనాలపై నవబారత్ ఫెటిలైజర్స్ నేతృత్వంలో రైతులకు అవగాహణ సదస్సును ఫిల్డు అఫీసరు సుదర్శనాచారి వివరించారు. ఈపందర్భముగా అయన మాట్లాడుదూ పంట సాగులో రసాయక ఎరవులు అదికముగా వాడకము వల్ల అహార ఉత్పతుత్తులు విషతుల్యము అవుతాయని రసాయాక ఎరువుల వదాడకము వల్ల క్రమ క్రమగంగ భూమిలో భూసారాం తగ్గి పోతాయి మానవ ,జంతుత వాళికి ముప్పు కలిగిస్తాయన్నాపరు. పర్యావరణ కాలుష్యాన్ని పెంచుతాయని చెప్పారు.సేంద్రియ జీవన ఎరువులు వాడడండ వల్ల పెట్టుబడులను తగ్గించ వచ్చుఅన్నారు. అలాగే అదిక దిగుబడులను పొందవచ్చునని వివరి ంచారు. నవబారత్ ఎరవుల వల్ల అతదిక పూత దిగుబడులు వస్తాయని చెప్పారు. జీవన ఎరవుఉలు పంటకు భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అబివృద్ధి చేసి మొక్కలకు కావల్సిన పోషఖాలను అందించి మొక్కల్లోవ్యాది నిరోదక శక్తిని పెంచుతాయని రైతులకు అవగామణ కల్పించారు.ఈ సంస్థ 20సంవత్సరాలు నుండి ఎరువును అందిస్తోందని వివరించారుజ

## గుర్రం బండి విజేత బళ్లారి గుర్రం..



**మిడుతూరు, జూన్30, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన మిడుతూరులో నిర్వహించిన గుర్రంబండి పరుగుపందాల మొదటి విజేత కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లాకు చెందిన గుర్రానికి దక్కింది. మిడుతూరులో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన గుర్రం బండి పరుగు పందాల పోటీలను టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు కాతా రామచంద్రారెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ పోటీల్లో 12 గుర్రం బండిలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో గుర్రం బండి విజేతలుగా మొదటి, రెండవ, మూడవ, నాలుగవ, ఐదవ స్థానాల్లో బళ్లారికి చెందిన ఇమ్రాన్ గుర్రం, మిడుతూరుకు చెందిన మూర్తుజావలి గుర్రం, నందికొట్కూరుకు చెందిన పటాన్‌బాషా గుర్రం, ఆత్మకూరుకు చెందిన హరుణ్‌బాషా గుర్రం, నందికొట్కూరుకు చెందిన షేక్ హుసేన్ బాషాల గుర్రాలు విజయం సాధించాయి. అయితే బహుమతి విజేతలకు దాతలు, మొదటి, రెండవ, మూడవ, నాలుగవ, ఐదవ జమాల్‌బాషా 25 తులాల వెండి, నగేష్ 20 తులాల వెండి, బన్నూరు సర్వోత్తమరెడ్డి 15 తులాలవెండి, ప్రమోద్ రెడ్డి 10 తులాల వెండి, నాగేంద్ర 5 తులాల వెండిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాతా మోహన్‌రెడ్డి, కాతా విష్ణువర్ధన్‌రెడ్డి, బన్నూరు సర్వోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ అధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**కర్నూలు విద్య, జూన్ 30, ప్రభాతవార్త:**
పేదవాడైనా.. ధనికుడైనా.. అందరు ఏకకంఠంతో... చెప్పేమాట ఆరోగ్యమే మహా భాగ్యం. అయితే ధనికుడు కోరితే కోరిన చోట కోరిన వైద్యులతో విలాసవంతమైన ఆసు పత్రుల్లో వైద్యాన్ని పొందగలరు కానీ బడుగు, బలహీనవర్గాల వారు ఖరీదైన వైద్యానికి భయపడి ప్రభుత్వ వైద్యశాలలో సరైన వైద్యం లబించక దిక్కుతోచని స్థితి ఉన్న ఈరోజుల్లో విశ్వహిందూ పరిషత్ యువ విభాగమైన సేవా సురక్షసంస్కార్ అనే గేయ వ్యాఖ్యాలను అనుసరించి పనిచేసే బజరంగ్ దళ్ అధ్వర్యంలో ఈనెల 23 నుంచి 30వ తేది వరకు సేవా సప్తాహం పేరుతో దళిత వాడల్లో బడుగు, బలహీనవర్గాల వారి నివసించే ప్రదేశాల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించాలన్న అదేశం మేరకు కర్నూలు జిల్లా బజరంగ్ దళ్ అధ్వర్యంలో కొండారెడ్డినగర్, భవానీ శంకర్ దేవాలయం, కర్నూలు నందు ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించినట్లు విశ్వహిందూ రాష్ట్రఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకటరామయ్య తెలిపారు. కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్లరమణ అధ్యక్షతన ఉపన్యాసం చేస్తు విశ్వహిందూ పరిషత్ షష్టిబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈకార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈమెగా వైద్యశిబిరంలో రక్తదానశిబిరం నిర్వహిస్తామని తెలిపారు. కనీ్వనర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ బజరంగ్ దళ్ అధ్వర్యంలో సేవా సప్తాహంలో భాగంగా గత సంవత్సరం ప్రకృతి సమతుల్యాన్ని కాపాడడం కోసంచెట్లునాటే కార్య క్రమం, అటుపోయినే సంవత్సరం మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు బానిసలైన యువకులకు సరైన కౌన్సిలింగ్ ఇచ్చి నషాముక్తభారత్ పేరుతో వారి అజాడ్యం నుండి వేరుచేశామని ఈసంవత్సరం ప్రజారోగ్యాన్ని ముఖ్యంగా బడుగు, బలహీనవర్గాల వారు నివసించేకాలనీల్లో అల్లోపతి ఆయుర్వేదం, హోమియోపతి వైద్యశిబిరాలు నిర్వహించాలన్న సంకల్పంతో ఈరోజు ఈకొండారెడ్డినగర్ నందు నగరంలోని ప్రముఖ వైద్యులతో ఉచిత వైద్యశిబరం నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి సందడి మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర మాతృశక్తి కన్వీనర్ గౌరి,విభాగ్ బజరంగ్ దళ్ కన్వీనర్ నీలి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నడవడిక నేర్పే వారే గురువులు

**వెల్దుర్తి,జూన్30,ప్రభాతవార్త :** నాన్న నడక నేర్పితే గురువులు సమాజంలో ఎంతో మందికి నడవడిక నేర్పుతారని వక్తలు అన్నారు.స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో ఆదివారం గురువు సి.సుబ్బయ్య పదవీవిరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పదవీవిరమణ పొందిన గురువు సి.సుబ్బయ్య,సి.లక్ష్మీదేవి దంపతులకు ముందుగా వెల్దుర్తికి చెందిన పూర్వపు విద్యార్థులు సుదర్శన్‌రెడ్డి,ప్రశాంత్‌కుమార్,పరుశరాముడు,సుధాకర్‌గౌడ్,మంజు,చాంద్,జాకీర్‌లు జులై1న తమ గురువు పెళ్లిరోజు కావడం,అంతకు ముందు రోజు జూన్30న పదవీవిరమణ పొందడంతో ఆ దంపతులకు బంగారు ఉంగరాలు కానుకగా ఇచ్చి పూలమాల,శాలవతో ఘనంగా సన్మానించి గురువు ఆశీర్వాదం పొందారు.అదేవిధంగా ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు వారికి శాలువ,పూలమాలలతో ఘనంగా సన్మానించి గురువు సుబ్బయ్య చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పగిడ్యాల ఎంఇఒ సుభాన్,యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు సురేష్,జయరాజ్,రిటైర్డ్ ఎంఇఒ క్రిష్ణయ్య,ఉపాధ్యాయులు వీరప్రసాద్,మద్దిలేటి,ప్రతిభ విద్యాసంస్థల కరస్పాండెంట్ అరుణాచలంరెడ్డి,హిందీ పండిట్ ఖాజాబేగ్,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,1984 బ్యాచ్ నుంచి 2023 వరకు విద్యార్థినీ,విద్యార్థులు, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెన్షన్ పంపిణి విజయవంతం చేయండి

**నందవరం జూన్ 30, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూ.4 వేల పెన్షన్‌తో పాటు నెలకు రూ.1000ల చొప్పున 3 నెలలకు రూ.3 వేలు అదనంగా మొత్తం రూ.7 వేలు ఈదఫా పంపిణి చేస్తు, ఇక నుండి ప్రతినెల రూ.4 వేల పెన్షన్ పంపిణి చేయడం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని నందవరం మండలం పూలచింత గ్రామ టిడిపి సర్పంచ్ అక్క మహేదేవి, బండే గురుస్వామి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మాట తప్పని మడమ తిప్పని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డికి నిరంతరం రుణపడి ఉంటామని మండల పెన్షన్ తరువున మరోమారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. నేడు జరగబోయే పెన్షన్ కార్యక్రమానికి గ్రామ గ్రామాన పెన్షన్ దారులు, టిడిపి కుటుంబ సభ్యులు అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రి ఆశయాలను నిలబెట్టాలని కోరారు.

## 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలి

**– విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి : ఎస్టీయు**



**నంద్యాల విద్య, జూన్ 30, ప్రభాతవార్త:**
గత వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టిందని విద్యారంగ సమస్యలు పరిష్కరించడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేకచర్యలు తీసుకోవాలని ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి, అజాం బేగ్‌లు పేర్కొన్నారు. ఆదివారం ఎస్టీయు భవన్‌లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గత వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులకు రావాల్సిన కరువు భత్యం బకాయిలు సరండర్‌లీవ్‌లకు సంబంధించిన సొమ్ము, పిఆర్సీ బకాయిలు రావాల్సిన సొమ్మును వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. ఉద్యోగులు సహనంతో ఓర్చుకొని ఎన్నికల సమయంలో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పామన్నారు. కూటమి ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలకు అనుగుణంగా 30 శాతం మధ్యంత భృతి ప్రకటించి ఆదుకోవాలని, 117 జీఓను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పక్షాన ఈప్రభుత్వం ఉందని నిరూపించుకునేందుకు సమస్యలతో పాటువారికి రావాల్సిన బకాయిలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సహాధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ నాగేంద్రకుమార్,నరసింహారావు, వీరప్ప, సుబ్బరాయుడు, నాగేంద్ర,నాగేశ్వర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమఠానికి రూ.2.25 లక్షలు విరాళం

**మంత్రాలయం,జూన్ 30,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి ఇద్దరు భక్తులు రూ.2.25 లక్షలు విరాళంగా ఇచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కెశ్రీనివాసరావు ఆదివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు బెంగళూరు పట్టణానికి చెందిన శ్రీమతి జయలక్ష్మి అన్నదానానికి రూ.లక్ష అదేవిధంగా గుల్బర్గా పట్టణానికి చెందిన శ్రీవత్స కులకర్ణి అన్నసంతర్పణ సేవకు రూ.1.25 లక్షలు విరాళంగా సమర్పించినట్లు పేర్కొన్నారు.ఇద్దరు భక్తులను పీఠాధిపతి ఫల,పుష్ప,మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు.

## ఎంపిఈఓలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

**– ఎంపిఈఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బసవరాజు**



**మంత్రాలయం,జూన్ 30,ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని ఎంపిఈఓలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఎంపిఈఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బసవరాజు అన్నారు.ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఎంపిఈఓలకు ఒక్కరూపాయి కూడా వేతనం పెంచలేదన్నారు. ప్రస్తుత నూతన ప్రభుత్వం ఎంపిఈఓలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచాలని కోరుతున్నట్లు తెలిపారు.అనంతరం ఎంపిఈఓల రాష్ట్ర కమిటీనిఎన్నుకున్నారు.ఇందులో ఎంపిఈఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బసవరాజు, ఉపాధ్యాక్షులుగా అనిల్,జనరల్ సెక్రటరీగా శశికుమార్, జాయింట్ సెక్రటరీగా రామాంజినేయులు, ట్రెజరర్‌గా పురుషోత్తంరెడ్డి,ఆర్గనైజేషన్ సభ్యులుగా అశోక్,మల్లేష్, ఫనికుమార్, సత్యనారాయణ, తిప్పేస్వామి,భవానిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ల వైద్యశిబిరానికి విశేష స్పందన..

**– 318 మందికి కంటి పరీక్షలు చేసిన వైద్యులు**

**– దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు**



**ఆదోనిలీగల్, జూన్30, ప్రభాతవార్త;** ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వామ్) మరియు ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) వారి సంయుక్త ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరామ్ ఆస్పత్రి, ఆరోగ్యశ్రీ వారి సహకారంతో ప్రముఖ ఎన్ఆర్ఐ కాకుబాల్ నగేష్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరానికి రోగుల నుంచి విశేష స్పందన లభించింది. ఆదివారం స్థానిక హరళయ్యస్వామి ఆలయం వద్ద ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరానికి ముఖ్య అతిథులుగా రాచోటి సుధాకర్, శిబిరం దాత కాకుబాళ్ నగేష్, వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, మమతాశ్రీ, చెన్నబసప్ప, మరియాల శ్రీధర్, విశ్వనాథ్, రఘు, శ్రీదేవి తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపును ఘనంగా ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో దాదాపు 318 మంది రోగులు హాజరై కంటికి సంబంధించిన వ్యాధులకు, లక్షణాలను వైద్యులు గుర్తించారు. వారికి ఉచితంగా మందులను అందించారు. పలువురిని ఆపరేషన్లకై రెఫర్ చేసినట్లు అవోపా ప్రెసిడెంట్ వంకదారి శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. అవసరమైన ప్రతిఒక్కరికీ విలువైన కంటి శుక్లానికి సంబంధించిన లెన్స్ ఉచితంగా అమర్చి అక్కడ ఆస్పత్రిలో రోగులు ఉండడానికి కావాల్సిన ఆహార, వసతి సౌకర్యాలను ఉచితంగా కల్పిస్తామన్నారు. ఆదోని-నంద్యాల రానుపోనూ రవాణణ సౌకర్యం కూడా ఉచితంగా కల్పించి, రోగులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తద్వారా ఖరీదైన వైద్యానికి నోచుకోని ఎంతోమందికి దారి చూపి కంటిచూపు కలిగించడంలో సఫలీకృతులైనందుకు తమకెంతో ఆనందంగా ఉందని ఎన్ఆర్ఐ కాకుబాల్ నగేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని పట్టణ వామ్ మరియు అవోపా సభ్యులు నాయకంటి రఘు, కోశాధికారులు డాక్టర్ రంజిత్‌కుమార్, యాదగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు ప్రతాప్, ఈరన్నశెట్టి, వెంకటేష్‌బాబు, లక్ష్మీనారాయణ, విశ్వనాథ్, సురేష్, మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతాశ్రీ, నాయకంటి శ్రీదేవి, దండల అనూష తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ సర్వసాధారణం..



**కోసిగి, జూన్ 30, ప్రభాతవార్త :** పదవీవిరమణ అనేది సర్వసాధారణమని, సంస్థకు చేసిన సేవలు గుర్తు ఉంటాయని ఆదోని ఆర్టీసీ డిపో మేనేజర్ రఫీక్‌అన్నారు..ఆదోని ఆర్టీసి డిపోలో అసిస్టెంట్ డిపో క్లర్క్‌గా విధులు నిర్వర్తిస్తున్న కోసిగి వాసి కోడి నాగరాజు ఆదివారం పదవీవిరమణ పొందారు.. ఈ సందర్భంగా డిపోలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేనేజరు రఫీక్‌తోపాటు డిపోలోని పలువురు ఉద్యోగులు హాజరై నాగరాజును సన్మానించి ఆయన చేసిన సేవలను కొనియాడారు..అనంతరం కోసిగిలో దుర్గానగర్‌లో కుటుంబ సభ్యులు కోడి నాగరాజుకు ఘనంగా సన్మాన సభను ఏర్పాటు చేసారు..ఆర్టీసీ కండక్టర్‌గా ఉద్యోగంలో చేరి డిపోకు ఎంతో సేవలు చేసారని, అనంతరం ఆయన చేసిన సేవలను గుర్తించి సంస్థ నాగరాజుకు ట్రాఫిక్ కంట్రోలర్‌గా బాధ్యతలను అప్పగించారు.. అనతి కాలంలోనే పదోన్నతి పొందారు..డిపో క్లర్క్‌గా విధులు నిర్వర్తించారు.. ఈ ఏడిసిగానే విదులు నిర్వర్తిస్తునే బాధ్యతగా డిపోలో సుమారు 38 సంవత్సరాల పాటుసంస్థలోత పనులు చేయడంతో పాటు సాటి ఉద్యోగుల పట్ల కలుపుకుని పోయేవారు.. దీంతో ఉత్తమ డిపో క్లర్క్‌గా కూడా ప్రశాంసను పొందారు.. కాగాఆదివారం పదవవిరమణ కావడంతో కొంచెం బాధగా అనిపించినా ఉద్యోగరీత్యా పదవివిరమణ అనేది సర్వసాధారణమైనది వారి కుటుంబ సభ్యులు అందరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని పలువురు కొనియాడారు..ముఖ్యంగా నాగరాజు ఉద్యోగం వృత్తి మీద ఎంతో శ్రద్దగా ఉండేవారని సమయపాలన పాటించి సాటి ఉద్యోగులను అప్రమత్తంచేసేవారని, ఆయన సేవలను ప్రతి ఒక్కరు గుర్తించుకొని ముందురు వెళ్లాలని అన్నారు.. అనంతరం శాలువలు, పూల మాలలతోకోడి నాగరాజును సన్మానించారు..సంస్థ ప్రతినిధులు, అధికారులు, దుర్గానగర్ పెద్దలు, తోటి ఉద్యోగులుకుటుంబ సభ్యులు తదితరలు పాల్గొన్నారు..

## క్రిష్ణగిరిలో వై.యస్.ఆర్ విగ్రహం నరికివేత

**క్రిష్ణగిరి,జూన్30,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో బస్టాండులో నెలకొల్పిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వై. యస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహంను శనివారం అర్థరాత్రి గుర్తు తెలిపిన దుండుగులు ధ్వంసం చేశారు.విగ్రహంనకు మెండెం నుంచి తల వేరు చేశారు.అలాగే చేతులను నరికి వేశారు.దీంతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.ఈ సంఘటనపై మండలంలోని వైసీపీ శ్రేణులు మండిపడ్డాయి.యస్.ఐకు పిర్యాదు చేసిని యం.పి.పి:ఈ సంఘటన జరిగిన సమాచారం తెలుసుకున్న మండల యం.పి.పి కంగాటివెంకటరామిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ధ్వంసం జరిగిన విగ్రహంను పరిశీలించారు. ఇలాంటి చర్యలకు పునరావృతం కాకుండా నిందితులను శిక్షించాలని యస్.ఐను కోరారు. వైసీపీ నాయకులు కటారుకొండ మాధవ రావు,జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలు బంకుల అనుమతుల కోసం ఆర్‌డిఓ కార్యాలయం చుట్టు నిరీక్షణ..!

: ఎస్సీఎస్టీ,బిసి,మైనార్టీల అభివృద్దిపై నిర్లక్ష్యదోరణి
: కలెక్టర్ ఆదేశాలను బేఖతారు చేస్తున్న ఆర్‌డిఓ
: విచారణ చేయమని ఆదేశాలిస్తే కనిపించని ఫైల్
: కాసులు చెల్లించే ఫైల్‌పై సంతకం సమయాన్ని వృదా చేస్తున్న ఆర్‌డిఓ కార్యాలయ సిబ్బంది
: ఇంకా వైసిపి పరిపాలన మైకం వీడని అధికార యంత్రాంగం
: ఓ టిడిపి ఎస్టీ నాయకుడుని ముప్పుతిప్పలు పెడుతున్న ఆర్‌డిఓ
: కేంద్ర అనుమతులు ఇచ్చినా పెట్రోలు బంకుల నిర్మాణంపై నిర్లక్ష్యపు చూపు




**ఆత్మకూరు జూన్29,ప్రభాతవార్త:** అంత నాఇష్టం నేను ఇంకా వైసిపి పరిపాలన రాష్ట్రంలో కొనసాగుతుంది అనే దీమలోనే విధులు నిర్వహిస్తున్న నన్ను ప్రశిస్తే కేసులు పెడతాను అంటూ ఓ పెట్రోలు బంకు నిర్మాణం కోసం అనుమతులకు అధికారులకు అన్ని సక్రమంగా ఉన్న రికార్డును ఉన్నతాధికారులకు అందజేశారు. కేంద్ర, ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం సబ్సీడి కోట క్రింద పెట్రోలు బంకులను అనుమతులు ఇచ్చారు. అయితే జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతార్ చేస్తున్న ఆర్‌డిఓ నిర్లక్ష్యదోరణి నేటికి వైసిపి పరిపాలన కొనసాగిస్తున్నారని చెప్పవచ్చు. శ్రీశైలం నియోజకవర్గంలో ఆత్మకూరు మండలంలో ఎస్టీ టిడిపి నాయకుడుని ముప్పు తిప్పలు పెడుతున్న ఆర్‌డిఓ రెవెన్యూశాఖ సిబ్బంది అని చెప్పవచ్చు. అందరు ఒకేసారి అధికారులతో అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన్నప్పటికి పైసల్ ఇచ్చిన ఫైల్ ముందుకు వెళ్లి ఆయా ప్రాంతాలలో పెట్రోలు బంకుల పనులు ప్రారంభించిన్నప్పటికి ఎస్టీ గిరిజన నాయకుడు కావడంతో ఆయనకు అనుమతులు ఇవ్వకపోవడం కోసం రకరకాల ఇబ్బందులు పెడుతున్నట్లు సమాచారం. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి గెలుపు కోసం కృషి చేసిన ఎస్టీ నాయకుడుని ఆర్‌డిఓ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూశాఖ అధికారులు ఆర్‌డిఓతో సహా నాకు ఎవరు చెప్పిన నేను ఎవరి మాట వినను అంటూ కాసులు చెల్లించే వారికే ఫైల్‌పై సంతకం చేస్తానని ముఖంపై చెబుతుండడం విశేషం. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి అక్రమాలతో మునిగి తెలుతున్న అధికారులను పక్కన పెట్టాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తూంటే ఒకవైపు బడుగు బలహీన వర్గాలు ముందుకు వెళేందుకు ప్రయత్నిస్తుంటే అధికారులు అడ్డంకులు చెప్పడంతో ఎస్సీ ఎస్టీల అభివృద్ధి ఎక్కడా వేసిన గొంగలి అక్కడే ఉందని చెప్పవచ్చు. ఇప్పటికైన అధికారులు స్పందించి ఉన్నతాధికారులకు పంపించాలని టిడిపి ఎస్టీ నాయకుడు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఖాళీగా ఉన్న భూమికి పోల్యూషన్ సర్టిపికేట్ అడిగిన ఏకైక అధికారులు అని చెప్పవచ్చు. ఏదిఏమైన్నప్పటికి కారా ్యలయం చుట్టు ప్రతిరోజు నీరిక్షణ చేస్తూ సమయాని వృదా చేస్తున్న ఇలాంటి అధికారులను టిడిపి ప్రభుత్వం పక్కన పెడుతుందా లేదా అనే విషయాని వేచిచూద్దాం. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో మంజూరైన పెట్రోలు బంకుల వివరాలు.. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఇండియన్ పెట్రోలు బంకులు నూతనంగా రెండు మంజూరుగా కాగా హెచ్‌పి పెట్రోలు మరో 3 ఆదనంగా మంజూరైన్నట్లు తెలసింది. పాములపాడు మండలం ఎర్రగూడూరు సమీపంలో 1, ఆత్మకూరు - శ్రీశైలం వెళ్లే రహదారిలో 1, బాపణంతాపురం సమీపంలో 1, వెలుగోడు మండలంలో వేల్పానూరు పోలీమేరలో మరో 1 మంజూరైన్నట్లు తెలసింది. నందికొట్కూరు నియోజకవర్గంలోని జూటూరు దగ్గర హెచ్‌పి1, కొత్తపల్లి మండలంలో శివపురం హెచ్‌పి1 నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడంతో ఎస్సీ, ఎస్టీ, బిసి నిరుద్యోగులు ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి జిల్లా కలెక్టర్‌ను అనుమతులు కోసం పంపించగా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారికి ఫైల్ పంపించడంతో కలెక్టర్ ఆదేశాలను బేఖాతార్ చేస్తూ ఒకసారి ఫైల్ కనిపించలేదంటూ మరో సారి ఫైల్ ఉంది పోల్యూషన్ సర్టిపికేట్ లేదని చెప్పడంతో ఎస్టీ నాయకుడు నిరుదో ్యగభృతి కోల్పోతానని ఆవేదన వ్యక్తం చేసు ్తన్నారు. ఏదిఏమైన్నప్పటికి ఉన్నతాధికారులు స్పందించి అవినీతి అక్రమాలలో మునిగి తేలుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్టీ నాయకుడు కోరుతున్నారు.

ఈ విషయంపై శనివారం ప్రభాతవార్త ఆత్మకూరు ఆర్‌డిఓ మిరియాల దాసును వివరణ కోరేందుకు ప్రయత్నించగా కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో ఆయన చరవాణి ద్వారా సమాచారం తెలుసుకునేందుకు ప్రయత్నించగా పోన్ రింగువుతున్న ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు. సామాన్యమైన ఫిర్యాదు దారులకు ఈ అధికారి పరిపాలన ఎలా ఉందో ఈ పోన్ ఎత్తిమాట్లాడకపోవడంతోనే విషయం తెలుస్తుంది.

## నేడు పగిడ్యాల మండలంలో ఫించన్ పంపిణీకి శ్రీకారం

**- 4947మంది ఫించన్‌దారులకు రూ.3,30,62500లు**

**పగిడ్యాల, జూన్ 30, ప్రభాతవార్త**



రాష్ట్రప్రభుత్వం ఆదేశాలమేరకు గ్రామ సచివాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారుల అధ్వర్యంలో పగిడ్యాల మండలంలో సోమవారం ఉదయం 10గంటలకు ఎన్‌టిఆర్ బరోసా ఫించన్ పంపిణీ చేసేందుకు అధికారులు రంగం సిద్దం చేశారు. రెండు రోజుల్లో ఫించన్ పంపిణీ పూర్తిచేసేందుకు అధికారులు సిబ్బందిని అదేశించారు. మండల పరిధిలో వృద్దులు, మత్స్యకారులు, వితంతువులు, వికలాంగులు, డప్పుకళాకారులు, అభయహస్తం, గీతకార్మికులు, కిడ్ని వ్యాధిగ్రస్తులు, వంటరి మహిళలు, ట్రాన్‌జెండర్స్, వివిధరకాలపైన ఫించన్ దారులు 4947 మంది వున్నారు. వీరికి రూ. 3,30,62,500లు ఫించన్ పంపిణీ చేసేందుకుఇప్పటికే వేల్ఫేర్ అసిస్టెంట్‌లు సిద్దం చేశారు. నెహ్రూనగర్ గ్రామ సచివాలయం -1 పరిధిలో 561 మంది, నెహ్రూనగర్ గ్రామ సచివాలయం -2 పరిధిలో 431 మంది, పాత ముచ్చుమర్రి గ్రామ సచివాలయం పరిధిలో 464 మంది, కొత్త ముచ్చుమర్రి గ్రామ సచివాలయం పరిధిలో 375 మంది, పగిడ్యాల గ్రామ సచివాలం- 1 పరిధిలో 585 మంది, పగిడ్యాల గ్రామ సచివాలయం -2 పరిధిలో 613 మంది, పగిడ్యాల గ్రామ సచివాలయం పరిధిలో 487 మంది, లక్ష్మాపురం గ్రామ సచివాలయం -1 పరిధిలో 262 మంది, లక్ష్మాపురం గ్రామ సచివాలయం -2 పరిధిలో 772 మంది, లక్ష్మాపురం గ్రామ సచివాలయం -3 పరిధిలో 398 మంది ఫించన్ దారులున్నారు. ఎన్‌టీఆర్ భరోసా ఫించన్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్దం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఏ జయసూర్య హజరవుతున్నారనీ ఎంపిడిఓ కవిరాజు తెలిపారు. అనంతరం మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుంది కావున మండలస్థాయి అధికారులందరు కార్యక్రమానికి హాజరుకావలసిందిగా ఎంపిడిఓ కవిరాజు కోరారు.

## ఎంపిని మర్యాద పూర్వకంగా కలిసిన మాదాసి

**- మాదారి కురువ సంఘం నాయకులు**



**హొళగుంద,జూన్ 30,ప్రభాతవార్త :** కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజును మాదాసి-మాదారి కురువ సంఘం తాలుక ప్రధాన కార్యదర్శి కురువ మల్లయ్య,హొళగుంద మండల అధ్యక్షులు పంపాపతిలు ఆదివారం ఢిల్లీలోని ఎంపి గెస్ట్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సత్కరించారు. ఈ సందర్బంగా ఎంపి బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కర్నూలు జిల్లా జీవనాడి అయిన వేదావతి ప్రాజెక్టు, నగరడోన రిజర్వాయర్,ఆలూరు నియోజకవర్గంలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ,జింకల పార్కు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. జిల్లాను అన్నివిధాలుగా అభివృద్ది చేసి ఎంపిగా తన పేరును నిలబెట్టుకుంటానన్నారు. అలాగే ఆలూరు తాలుకలో రోడ్లు,తాగునీరు,గ్రామాల్లో సిసి రోడ్లు,డ్రైనేజీలు నిర్మిస్తామని తెలిపారు. నన్ను గెలిపించిన కర్నూలు జిల్లా ప్రజలకు ఎంతో రుణపడి ఉంటానని వారన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు గాదిలింగప్ప, చాగప్ప,హొళగుంద మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు నవీన్,సింగం సుదర్శన్ శెట్టి,వెంకటేష్,సమ్మతగేరి కేశప్ప,లోకేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిఎం కు విన్నవించిన టిడిపి యువ నాయకులు

**ఆదోని అర్బన్,జూన్ 30,ప్రభాతవార్త**



సుమారు 35ఏళ్లుగా నివసిస్తున్న కుటుంబాలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి,టిడిపి యువ నాయకులు మారుతినాయుడులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు విన్నవించారు. శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి మా 104బసాపురం గ్రామంలో గత 35సం॥లుగా ఇంటి పట్టాలు లేక ఎస్‌సి, ఎస్‌టి,బిసి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని కావున ఇంటి పట్టాలు మంజూరు చేయాలని వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి,టిడిపి యువ నాయకులు మారుతినాయుడులు మాట్లాడుతూ గ్రామంలో నివసిస్తున్నటువంటి వారికి పట్టాలు మంజూరు కొరకు జిల్లా కలెక్టర్ ద్వారా విచారణ చేపట్టి భూ సేకరణ చట్టం ద్వారా భూమిని సేకరించి ఆ భూమి రైతులకు పరిహారం అందించి అక్కడ నివసిస్తున్న కుటుంబాలకు ఇంటి పట్టాలతో పాటు మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు,ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకిల సహకారంతో గ్రామాన్ని అభివృద్ది చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించడానికి తగు చర్యలు తీసుటామని హామీ ఇవ్వడం జరిగింది.

## గుండ్లకొండలో పారిశుద్ద్య పనులు



**దేవనకొండ,జూన్ 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుండ్లకొండ గ్రామంలో ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి సూర్యనారాయణ ఆద్వర్యంలో ఆదివారం పారిశుద్ద్య కార్మికులు పారిశుద్ద్య పనులు చేపట్టారు. ఈ సందర్బంగా ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామస్తులు తమ ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే రోగాలు దరి చేరవన్నారు. ప్రజా ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని రోగాలు ప్రబలకుండ ఉండేందుకు గ్రామంలో పారిశుద్ద్య కార్మికుల చేత డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పూడికను తొలగించడం జరిగిందన్నారు. గ్రామాల ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.

## ఘనంగా హజరత్ మేకల దాదా ఉరుసువేడుకలు



**పగిడ్యాల, జూన్ 30, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామంలోని హజరత్ మేకలదాదా (సయ్యద్ షాఅబ్దుల్‌ఖాదర్‌ఖాద్రి) 28వ ఉరుసు వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. నిర్వాహకులు మహమ్మద్ జబీవుల్ల ఖాద్రి, అబ్దుల్ ఖాదర్, ఇబ్రహీం, మెమిన్లు, ఉరుసు వేడుకలు నిర్వహించారు. ప్రత్యేకంగా దువా ఫాతిహాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.

## నారాయణ విద్యాసేవలు మరులేనివి

**- మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి**

**పత్తికొండ,జూన్ 30,ప్రభాతవార్త :** పందికోన గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎస్‌టియు రాష్ట్ర నాయకులు కుంపటి నారాయణ విద్యాసేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని రమ్యారిస్టార్‌లో కుంపటి నారాయణ వారి సతీమణి భారతి దంపతుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా వివిధ గ్రామాల ప్రజలు,రాజకీయ నాయకులు,విద్యార్థులు,బంధువర్గం, ఉపాధ్యాయులు,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు దంపతులిద్దరిని శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభకు ఎస్‌టియు రాష్ట్ర నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి హాజరయ్యారు. అలాగే ఎస్‌టియు రాష ప్రధాన కార్యదర్శి తిమ్మన్న,జిల్లా అధ్యక్షులు గోకారిలు వచ్చారు. ఈ సందర్బంగా కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ నారాయణ,భారతి విద్యాసేవలు మరువలేనివని అనన్నారు. వీరు తన 34ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో అనేక మంది విద్యార్థులకు విద్యను అందించి అంకిత భావంతో తీర్చిదిద్దారన్నారు. నారాయణ వయో విద్య,అక్షర మహిళా ఉద్యమంలో చాలా భాద్యతగా పనిచేశారన్నారు. కేవలం విద్యాభోదనకే పరిమితం కాకుండ సామాజిక చైతన్యంలో పాలు పంచుకున్నారని తెలిపారు. ఆయన ఎక్కడ పనిచేసినా ఆ పాఠశాలను ఒక దేవాలయంగా తయారు చేశారన్నారు. అపురూపంగా తీర్చిదిద్దారన్నారు. ఉపాధ్యాయ వృత్తికే పరిమితం కాకుండ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేస్తూనే పోరాడేవారు అన్నారు. ఉపాధా ్యయ,ఉద్యోగ సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జిల్లా వయోజన విద్యా డైరెక్టర్ రమణ,మండల విద్యాధికారులు తిమ్మారెడ్డి,రంగస్వామి,మస్తాన్‌వలి, ప్రముఖ రంగస్థల నటులు రంగారెడ్డి,లక్ష్మినారాయణ,ఎస్‌టియు నాయకులు చింతకుంట రమేష్,ఆదోని నాగరాజు,ఆలూరు నాగరాజు,సుంకన్న,వెంకటేశ్వర్లు,జిల్లా ఆర్థిక కార్యదర్శి రామమోహన్‌రెడ్డి,హోసూరు చంద్రశేఖర్,బలరాముడు,మారుతి తదితరులున్నారు.



## మాలమల్లేశ్వరుడికి విశేష పూజలు



**హొళగుంద,జూన్ 30,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు పంపన్న స్వామి, మహేష్ స్వామిలు స్వామి వారికి కుంకుమార్చన, ఆకుపూజ, మహామంగళారతి తదితర పూజలు చేశారు. కొంతమంది భక్తులు ప్రతి మెట్టుకు కుంకుమ బండారు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. ఆలయ కమిటీ ఆద్వర్యంలో విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. భక్తులతో దేవరగట్టు ప్రాంగణం కిక్కిరిసింది.

## నేడు జరిగే పెన్షన్ల పంపిణీలో టిడిపి,జనసేన,బిజెపి నాయకులు పాల్గొనాలి



**దేవనకొండ,జూన్ 30,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మరియు ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్ సూచన మేరకు నేడు జరిగే సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి గ్రామ కమిటీ అధ్యక్షులు,సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, క్లస్టర్లు,యూనిట్,బూత్ ఇంచార్జ్‌లు, మాజీ సర్పంచ్‌లు,మాజీ ఎంపిటిసిలు, మాజీ జడ్‌పిటిసిలతో పాటు జనసేన,బిజెపి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించాలని టిడిపి మండల కన్వినర్ విజయభాస్కర్‌గౌడ్ సూచించారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్లను పెంచి పంపిణీ కార్యక్రమంలో సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి పాల్గొనడం జరుగుతుందని కావున మనమందరం కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప,బడిగింజల రంగన్న,రామారావునాయుడు,మల్లయ్య, ఆకుల వీరేష్,సర్పంచ్‌లు భాస్కర్,శివరామప్ప,మల్లికార్జునగౌడ్,రాజశేఖర్‌గౌడ్,బండ్లయ్య,రాజాసాహెబ్,వెంకటస్వామిగౌడ్,రాజగోపాల్‌గౌడ్,మస్తాన్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్లు మంజూరు చేయాలి



**నందికొట్కూరు,జూన్ 30,ప్రభాతవార్త:** గత ఆరు నెలలు క్రితం పెన్షన్లు దరఖాస్తులు వారికి నూతన పెన్షన్లు, ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు 50 ఏళ్ళు దాటిన ఎస్సీ,ఎస్టీ బీసీల వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా నాయకుడు పి.వేంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు టిడిపి ప్రభుత్వం ఇఛ్చన హామీ మేరకు రూ.3 వేల నుండి 4 వేలు అలాగే వికలాంగులకు పెంచడం హార్షణీయమని, దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలని కోరారు. గతంలో మున్సిపాల్టి నివాసంలో ఉన్నవారికి అయిదు సెంట్లు స్థలం ఉన్న వారికి,మూడు యూనిట్లు కరెంటు బిల్లు వచ్చిన వవారికి అన్ని రకాల పించన్లు రద్దు చేశారని నూతన ప్రభుత్వం గతంలో ఉన్న జీఓను రద్దు చేసి అందరికి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సుధాకర్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా ఒంగోలు జాతి ఎడ్ల పోటీలు





**తుగ్గలి,జూన్ 30,ప్రభాతవార్త**

ఒంగోలు జాతి ఎడ్ల ప్రదర్శన మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో హోరాహోరీగా జరిగాయి. శ్రీశ్రీ సద్గురు కాశిరెడ్డి నాయన 19వ ఆరాధన సందర్బంగా గ్రామస్తులు నిర్వహించిన ఒంగోలు గిత్తల బండలాగుడు పోటీలు నువ్వా-నేనా అన్నరీతిలో తలబడ్డాయి. ఈ పోటీలను మొదటి బహుమతి దాత అవుకు మండలం సంగపట్నంకు చెందిన లక్ష్మీదేవి ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా కడప జిల్లా మాచర్ల గ్రామానికి చెందిన బ్రహ్మానందంరెడ్డి వృషభాలు విజేతగా నిలిచాయి. వీరికి రూ.40వేలు నగదును లక్ష్మీదేవి అందచేశారు. 2వ విజేతగా ఒంగోలు జిల్లా గుర్లమానుదొడ్డి గ్రామానికి చెందిన కురువ కర్రెప్ప గిత్తలు గెలుపొందాయి. వీరికి రాంపల్లి కిష్టప్ప,నల్లగుండ్ల రామయ్య,అగ్రహారం కోదండరాముడులు రూ.30వేల నగదు,3వ విజేతగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు గ్రామానికి చెందిన మంగలి నాడేపన్న గిత్తలు గెలుపొందాయి వీరికి పగిడిరాయి నెట్టికంటి రూ.20వేలు,4వ విజేతగా అనంతపురం జిల్లా బొందిలదిన్నె గ్రామానికి చెందిన జంగం బ్రదర్స్ గిత్తలు గెలుపొందాయి. వీరికి చిట్యాటల రాజు,రాంపల్లి లక్ష్మన్న,చనుగుండ్ల సుంకన్నలు రూ.15వేలు,5వ విజేతగా పెండేకల్ గ్రామానికి చెందిన నాగభూషణం గిత్తలు గెలుపొందాయి. వీరికి రాంపల్లి హనుమంతు రూ.10వేలు నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ మనేంద్ర, వైసిపి నాయకులు ఈశ్వర్‌రెడ్డి,చక్రవర్తి,చిట్యాల రాజు,టిడిపి నాయకులు శ్రీనివాసులు, వాల్మీకి సంఘం నాయకుడు సూరన్నతో పాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి పౌరుడు ఒక చెట్టును నాటాలి



**నందికొట్కూరు,జూలై 30,ప్రభాతవార్త:** దేశ ప్రధాని నిర్వహించిన మన్‌కీ బాత్ 111వ ఎపిసోడ్ అమ్మ యొక్క ప్రాముఖ్యత పేరుతో ప్రతి పౌరుడు ఒక మొక్క నాటాలని దేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు నిచ్చారు. ఆదివారం పట్టణంలోని వడ్డెకాలనీ ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని స్తానికులతో కలిసి బిజెపి నాయకులు డా.వీరం మురళీధర్ రెడ్డి, సుబ్బరాయుడు తిలకించారు. 2014 అక్టోబర్ 3న మొదటి ఎపిసోడ్ ప్రారంభమైందని పేదల కోసం ఖాధీ దుస్తులను కొనుగోలు చేయాలని శ్రోతలను మోడీ కోరారు. స్వచ్ఛభారత్ అభియాన్,భారతదేశం యొక్క మార్స్ మిషన్ విజయం, నైపుణ్యాభివృద్ధి మరియు వికలాంగ పిల్లల గురించి కూడా చర్చించారు. 2023 ఏప్రెల్ 30న 100 ఎపి సోడ్ జరిగిందని, ఎన్నికల సంధర్భంగా నిలిచి పోయిన మన్‌కీ బాత్ తిరిగి ప్రారంభం అయినట్లుగా బిజెపి నాయకులు తెలిపారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఆర్‌ఆర్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**పత్తికొండ,జూన్ 30,ప్రభాతవార్త :** అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఆర్‌ఆర్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్బంగా ఆదివారం వారు మాట్లాడుతూ ఆర్‌ఆర్ పాఠశాలలో మౌలిక వసతులు లేవని,క్వాలిఫై టీచర్లు లేరని,ప్లే గ్రౌండ్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. పాఠశాలలో సమస్యలను చెప్పేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వస్తే పాఠశాల యజమాని ఉండడని దీంతో సమస్యలు ఎవరికి చెప్పాలని వాపోయారు. పాఠశాల కరస్పాండెంట్ ఎక్కడుంటాడని విద్యార్థుల తల్లిదండ్రులు అడిగితే సిబ్బంది సరైన సమాధానం కూడా చెప్పడం లేదన్నారు. ఇప్పటికైనా పట్టణంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఆర్‌ఆర్ స్కూల్ గుర్తింపు రద్దు చేసి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఉద్యమ పురిటిగడ్డపై జనజాతరను విజయవంతం చేయండి



**పత్తికొండ,జూన్ 30,ప్రభాతవార్త :** ఈ నెల 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఉద్యమ పురిటిగడ్డపై జనజాతరను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులు పులికొండ మాదిగలు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్‌సి కాలనీలో మారెమ్మ గుడి ఆవరణలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జూలై 7న ప్రకాశం జిల్లా ఈదముడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ జనజాతర జరుగుతుందని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నరిసింహులు మాదిగ,రంగస్వామి మాదిగ,ముత్యాల ఈశ్వరయ్య మాదిగ,ఎస్‌సి కాలనీ యువకులు పాల్గొన్నారు.

## ఎస్‌సి సంక్షేమ హాస్టల్‌లో ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు ఇవ్వాలి

**ఆదోని,జూన్ 30,ప్రభాతవార్త :** ఎస్‌సి సంక్షేమ హాస్టల్‌లో దరఖాస్తు చేసిన ప్రతిఒక్క విద్యార్థికి హాస్టల్ సీటు ఇవ్వాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. ఆదివారం ఎస్‌ఎఫ్‌ఐ ఆద్వర్యంలో పట్టణంలో ఎస్‌సి సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ రంగలక్ష్మిదేవికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఆదోని ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని విద్యార్థుల తల్లిదండ్రులు వేరే రాష్ట్రాలకు వలసలు వెళ్తున్న పరిస్థితి ఉందని దీంతో ఎస్‌సి హాస్టల్‌లో విద్యార్థులకు సీట్లు లేకపోవడం వల్ల విద్యను మద్యలోనే ఆపేసే పరిస్థితి ఉందని కావున దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు ఇవ్వాలన్నారు. అలాగే ఎస్‌సి హాస్టల్‌లో మెడికల్ క్యాంపు నిర్వహించాలని, మౌలిక వసతులు కల్పించాలని,సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆద్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నాగరాజు,పవన్,మోహన్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# బనగానపల్లె మండల సర్వసభ్య సమావేశం

- ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి అధికారులు మాత్రం శాశ్వతం
- అధికారులు బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలి
- తెలిసీ కూడా తప్పుచేసిన అధికారుల పై చర్యలు తప్పవు
- సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
- ఆర్అండ్బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెరూరల్, జూన్ 30, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో గల పొదుపు భవనంలో బనగానపల్లె మండల సర్వసభ్య సమావేశాన్ని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడివో నాగరాజు, ఎంపిపి మానసవీణల అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయని ప్రభుత్వ అధికారులు మాత్రం శాశ్వతంగా పనిచేస్తుంటారని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి గుర్తు చేశారు. కావునా ఏ ప్రభుత్వ అధికారులైనా పార్టీలకు తొత్తులుగా మారి అలసత్వంతో విధులు నిర్వహించరాదని మంత్రి హితవు పలికారు. తమకు తెలిసీ కూడా తప్పుచేసే అధికారుల పై చర్యలు తప్పకుండా తీసుకుంటామన్నారు. గడిచిన ఐదేళ్లల్లో వైకాపా ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా అధికారులు తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన సూచించారు. అదే విధంగా ప్రభుత్వ అధికారులు బాధ్యతయుంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆకాంక్షించారు. ముందుగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలోనికి చేరుకోగానే పలు శాఖలకు చెందిన అధికారులతోపాటు తేదేపా నాయకులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు మంత్రికి పుష్పగుచ్ఛలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సమావేశంలో పలు శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అలాగే పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి, ఎర్రగుడి ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, తిమ్మాపురం సర్పంచ్ అల్లె సుప్రజ, పసుపల, చిన్నరాజుపాలెం తండా, తమ్మడపల్లె, రామతీర్థం, చెరువుపల్లె, చెర్లోకొత్తూరు గ్రామాలకు చెందిన పలువురు సభ్యులు ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ నందు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి మాట్లాడుతూ గ్రామాల్లో వాటర్‌మెన్‌లేక నీటి సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. విద్యాశాఖ తరుపున ఎంఈవో స్వరూప రాణి తమ నివేదికను సభ దృష్టికి తీసుకురాగా నెలలో ఎన్నిసార్లు పాఠశాలల తనిఖీలు చేశారు తమకు రికార్డులు పంపాలని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశించారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకంలో భాగంగా జూలై 1వ తేదిన మూడు నెలల బోనస్‌తో కలిపి రూ.7వేలు పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఈ ఉత్సవంలో అధికారులు పాల్గొనాలని తెలియజేశారు. తమ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళల్లో ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మానసవీణ, జెడ్పీటీసీ లక్ష్మిసుబ్బమ్మ, పట్టణ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, పంచాయతీరాజ్ డీఈఈ నాగశ్రీనివాసులు, హౌసింగ్ డీఈఈ కృష్ణారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ ఉమాకాంత్‌రెడ్డి, తహసీల్దార్ రవీంద్రారెడ్డితోపాటు అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో భాగస్వామ్యం కండి..

- టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చాన జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

**కర్నూలు హాస్పిటల్, జూన్ 30, ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఇచ్చిన మేరకు పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడం జరిగిందని, అలాగే ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి పెంచిన రూ.1000 కలిపి రూ.3 వేలు మొత్తం రూ.7 వేలను జూలై 1న ఉదయం 6 గంటల నుంచి పెన్షనర్లకు పెన్షన్ అందజేయడం జరుగుతుందని కర్నూలు టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా చరిత్రలో ఏనాడు లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై 1న ఉదయం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మండల పెనుమాక గ్రామంలో లబ్దిదారుల ఇళ్ళకు వెళ్లి పెన్షన్ అందజేయనున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని కర్నూలు జిల్లా పరిధిలోని లబ్దిదారులకు కూడ టిడిపికి రాష్ట్ర, జిల్లా నియోజకవర్గం, మండల, గ్రామ బూత్‌స్థాయి నాయకులందరు అధికారులందరితో కలిసి పెన్షన్ దారుల ఇంటికి వెళ్లి అందజేసి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచి ఇస్తున్నామని లబ్దిదారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.



# జూలై 1 నుంచి ఇంజనీరింగ్ ప్రవేశాల ప్రక్రియ

- నోటిఫికేషన్ విడుదల చేసిన రాష్ట్ర కన్వీనరు

**నంద్యాల విద్య, జూన్ 30, ప్రభాతవార్తః** రాష్ట్రంలో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్దేశించిన ఏపీఈఏపిసెట్ అడ్మిషన్ల ప్రక్రియ జూలై 1 నుండి ప్రారంభం అవుతుందని సాంకేతిక విద్యాశాఖ సంచాలకులు కన్వీనర్ డా.బి నవ్య తెలిపారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు ప్రక్రియను ప్రారంభించనున్నారు. విద్యార్థులు జూలై 1నుంచి జూలై 7 లోపల ఈ ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. జూలై 4 నుంచి 10వ తేది వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందన్నారు. 8వ తేది నుంచి 12వ తేది వరకు 5 రోజుల పాటు అప్షన్లు ఎంపిక పూర్తిచేసుకోవాలని కన్వీనర్ స్పష్టం చేశారు. ఐచ్చికాల మార్పుకు 13వ తేది నిర్ధేశించామని 16న సీట్ల కేటాయింపు పూర్తిచేస్తామన్నారు. సెల్ఫ్‌జాయింగ్ కళాశాలలో రిపోర్టింగ్ కోసం జూలై 17 నుంచి 22 వరకు వారికికేటాయించిన కళాశాలల్లో చేరాలని ఆదేశించారు. జూలై 19 నుంచి తరగతులు ప్రారంభవం అవుతాయని ఆమె పేర్కొన్నారు. బి ఫార్మసీ అడ్మిషన్లుకు సంబంధించి ప్రత్యేకంగా నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# కాస్త ఓపిక పట్టండి : మంత్రి బిసి



**కోవెలకుంట్ల, జూన్ 30,ప్రభాతవార్త** దృష్ట పాలన నుండి మనము అదికారములోకి వచ్చి కొద్ది రోజులు మాత్రమే అయిందని కాస్త ఓపిక పట్టితే అన్ని గ్రామాల సమస్యలను తీర్చుకుందామని రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి చెప్పారు. అదివారము సాయంత్రము 4.30నిమిషాలకు కోవెలకుంట్ల పట్టణంలోని అర్‌అండ్‌బి అతితిగృహము వద్ద మండలంలోని కార్యకర్తలతో అయన సమావేషము నిర్వహించారు. శాసన సభ్యుడిగా ,మంత్రిగా బాద్యతలు చేపట్టిన పిదప మొదటి సారి రోడ్డు భవనాల శాఖమంత్రి కోవెలకుంట్లకు రావడము జరిగింది. దీనితో అయనను కలువడానికి కార్యకర్తలు ఒగ్రబాకారు. ఒకానొక సమయంలో వారికి సముదాయించడానికి పోలీసుల చేత కూడా లేదు. దీనితో అతిథి గృహములో నుండి ఏకంగ అయనే బయలకు రావడము జరిగింది. ఈసమయంలో కార్యకర్తలు మంత్రిలతో పోటో దిగడము కాస్త సమన్వయం పాటించారు., అనంతరము అయన ఒక్కోక్క గ్రామానికి చెందిన కార్యకర్తలతో విడివిడి మాట్లాడారు. ఈసందర్భముగా అన్ని గ్రామాల నాయకులు అయనకు సమస్యల మాల సమర్పించారు. దీనితో అన్ని గ్రామాల్లో సమస్యులున్నాయని తనకు తెలుసునని వాటిని క్రమపద్దతిలో ప్రాదాన్యతను బట్టి తీర్చుకుందామని చెప్పారు. అయితే మనము మన పార్టి అదికారము చేపట్టి కొద్ది రోజులు మాత్రమే అయినందున అన్నింటిని తీర్చుకుందామని చెప్పారు. కావున అందరు కాస్త ఓపిక పట్టాలని కోరారు అనంతరము బిసిల సంఘం నాయకుడు బాలాజీ సింగ్, మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంతో కలిసి మంత్రికి శుబాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజినవేములు నాయకులు వుశేనయ్య, రాదాకృష్ణా, వెలగటూరు నాయకుడు దనుంజయదవ్, పెద్దకొప్పెర్ల సర్పంచు వెంకటేశ్వరరెడ్డి , చిన్నకొప్పెర్ల నాయకలు



బుచ్చన్న, వెంకటసుబ్బారెడ్డి, భూపాల్‌రెడ్డి, యం.గోవిందిన్నె నాయకుడు బాలరాజు, వల్లంపాడు సర్పంచు జగదీశ్వరరెడ్డి, లింగాల నాయుడు, రేవనూరు నాయకులు చిన్ననరసింహారెడ్డి కలుగొట్ల నాయకుడు మండల పార్టి ఉపాద్యక్షులు గడ్డంనాగార్జునరెడ్డి, పొట్టిపాడు నాయకుడు సుబ్బారెడ్డి, సౌదరిదిన్నె నాయకుడు సుబ్బారెడ్డి బండ్ల దస్తగిరి అమడాల అబిరుచి మద్దిలేటి, కోవెలకుంట్ల యస్‌టినాయకుడు టౌన్‌నాయకుడు పెనుగొండ రాజశేఖరు, మరళీ, రాష్ట్ర కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి, గడ్డంనాగేశ్వరరెడ్డి, గాండంశెట్టి రమణయ్య, లాయర్లు అంజనేయులు, శ్రీకాంత్, గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌కు సర్వాధికారాలు ఉంటాయి

- మాజీ ఎమ్మెల్యే



**నందికొట్కూరు, జూన్ 30, ప్రభాతవార్త:** మున్సిపాల్టిలో సర్వాధికారాలు చైర్మన్‌కే ఉంటాయని అభివృద్ధి పనుల అజెండాలోని అంశాల ఆమోదంలో చైర్మన్ మరియు కౌన్సిలర్లకు అధికారాలు ఉంటాయని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి తెలిపారు. ఆదివారం స్తానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతు ఈ నెల 29న జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో జరిగిన సంఘటనపై ఆయన మాట్లాడుతు భారత రాజ్యాంగంలో మహానీయులు డా.బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ హక్కుల వల్ల ఎమ్మెల్యేగా ఎన్నికైన గిత్తా జయసూర్య దళిత ఎమ్మెల్యేను అని తనను తాను తగ్గించుకోకుండా ఉండాల్సిందని మాజీ ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. గౌరవ ప్రదమైన హోదాలో హాజరయిన ఎమ్మెల్యే ప్రజా సమస్యలపై, అభివృద్ధి కార్యాక్రమాలను సమీక్షించి అవి అమలు అయ్యేలా ఆదేశాలు జారీచేయవచ్చునన్నారు. సమావేశం నిర్వహాణ అజెండాలోని అంశాలను చేర్చడం వాటిని ఆమోదం పొందేలా చూడడం చైర్మన్‌కే అధికారం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వై.వి.రమణ, నాయకులు కోకిల రమణారెడ్డి, ముస్లీం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి కార్మికుడికి అండగా ఉంటా..!

- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి



**ఆదోని, జూన్ 30,ప్రభాతవార్త :** ప్రతి కార్మికుడికి అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. ఆదివారం బిఎంఎస్ ఆటో యూనియన్ కార్మిక సంఘం నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిని కలిసి తమ సమస్యలు విన్నవించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ కార్మికుడికి ఎటువంటి అవసరం ఉన్నా స్వయంగా నన్ను కలిస్తే వారి సమస్యలు పరిష్కరిస్తానని, ఆటో యూనియన్‌కు సంబంధించినటువంటి కార్మికుల సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మీ సమస్యలు పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చి మీలో ఒకడిగా ఉంటానని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి బోయ నాగేంద్ర, బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భావరామాయణ రామావతారణ బుక్‌ను ఆవిష్కరించిన పీఠాధిపతి



**మంత్రాలయం, జూన్ 30, ప్రభాతవార్త:** కర్ణాటక రాజధాని అయిన బెంగళూరులోని రామచంద్రాపుర మఠం పీఠాధిపతి అయిన శ్రీ రాఘవేశ్వర భారతి స్వామీజి రచించిన భావ రామాయణ రామావతారణ అనే నూతన బుక్‌ను మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఆదివారం ఆవిష్కరించారు. బెంగళూరులోని పిఈఎస్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతితిగా పాల్గొన్న పీఠాధిపతి చేతులమీదుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముందుగా పీఠాధిపతికి ఘనంగా నస్వాగతం పలికారు. అనంతరం ఈ పుస్తకాన్ని ఆవిష్కరించి భక్తులకు అంకితం చేశారు

# అదుపుతప్పి సిమెంటు లారీబోల్తా

- డ్రైవర్‌కు తీవ్ర గాయాలు - కేసు నమోదు చేసిన పోలీసులు



**మాధవరం(మంత్రాలయం), జూన్ 30, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామ సమీపంలో ఆదివారంజరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. మాధవరం ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం, బీజాపూర్ నుండి తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ పట్టణానికి ఓ లారీలో సిమెంటు లోడుతో బయలుదేరింది. అయితే వేకువజాము సమయంలో రచ్చుమర్రి గ్రామ సమీపంలో లారీ వెళుతుండగా లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనున్న పొలంలోకి దూసుకెళ్ళి బోల్తాపడింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్ పక్కీరయ్యకు చేయివిరిగి తీవ్ర గాయాలపాలయ్యాడు. సమాచారం తెలుసుకున్న మాధవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. వివరాలు సేకరించి తీవ్ర గాయాలపాలైన డ్రైవర్‌ను మెరుగైన వైద్యం నిమిత్తం 108 వాహనంలో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

# జాతీయ రహదారిపైనే వాహనాలు నిలిపివేత

- ప్రమాదాలు జరిగితే ఎవరిది బాధ్యత
- వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయించాలంటున్న భక్తులు
- శ్రీమఠం చర్యలు చేపట్టాలంటున్న భక్తులు,ప్రయాణికులు



**మంత్రాలయం, జూన్ 30, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని సూగూర్ క్రాస్‌వద్ద నిర్మించిన శ్రీ అభయాంజనేయస్వామి దర్శనార్థమై ప్రతిరోజు వందల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు. ఈ దేవాలయం జాతీయ రహదారి 167కు ఆనుకొని నిర్మించారు. ముఖ్యంగా ప్రతిరోజు మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి దర్శనానికి బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, కర్నూలు తదిర పట్టణాల నుండి ఆటోలు, కార్లు, బస్సులలో అత్యధికంగా భక్తులు విచ్చేస్తూ ఉంటారు. అయితే తిరుగు ప్రయాణంలో రోడ్డుపక్కనే ఉన్న శ్రీ అభయాంజనేయస్వామిని కూడా దర్శించుకుంటారు. అయితే భక్తులను తీసుకువచ్చిన వాహనాలుమాత్రం జాతీమ రహదారిపైనే నిలుపుతున్నారు. ప్రతిరోజు ఈ రహదారిపై ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఆటోలు, కార్లు, టెంపోలు, టాటాఎస్ తదితర వాహనాలు దేవాలయం ముందుభాగంలోని జాతీయ రహదారిపై నిలపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దేవాలయం సమీపంలో వాహనాల పార్కింగ్‌కు శ్రీమఠం స్థలం కేటాయించక పోవడంతో వాహన దారులు జాతీయ రహదారిపైనే వాహనాలు నిలిపే పరిస్థితి ఏర్పడింది. ఈ రహదారిపై వాహనాలు అధిక వేగంతో వెళుతున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారంటూ ప్రయాణికులు, భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా శ్రీమఠం యాజమాన్యం స్పందించి దేవాలయం సమీపంలో ప్రత్యేక వాహనాల పార్కింగ్‌కు స్థలం ఏర్పాటుచేసి భక్తుల ప్రాణాలనుకాపాడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# వైసిపి నుండి బిజెపిలో చేరిన వంద కుటుంబాలు



**ఆదోని, జూన్ 30,ప్రభాతవార్త :** పట్టణంలోని అరుణ్‌జ్యోతినగర్‌లో 8వ వార్డు ఎం మల్లికార్జున ఆద్వర్యంలో ఆదివారం వైసిపి నుండి 100కుటుంబాలు బిజెపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎం మల్లికార్జున మాట్లాడుతూ డాక్టర్ పార్థసారథి ఆలోచన విధానం, ఆదోని అభివృద్ధి పట్ల ఆయనకున్న అంకితభావం చూసి పార్టీలో చేరామన్నారు. ప్రజలకు ఏ విధంగా సేవ చేస్తే మంచి నాయకుడు అనిపించుకుంటామో అలాంటి ఆలోచన విధానానికి తగ్గ నాయకుడు డాక్టర్ పార్థసారథి అని అన్నారు. ఎమ్మెల్యే పార్థసారథి ఆద్వర్యంలో ఆదోని అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి నాయకుడు ఎమ్మెల్యే అవ్వడం ఆదోని ప్రజల అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాగరాజుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కుమార్, దేశాయి చంద్రన్న తదితరులు పాల్గొన్నారు

# మహిళ ఆత్మహత్య



**క్రిష్ణగిరి, జూన్30,ప్రభాతవార్త :** మండల పరిదిలోని అమకతాడు గ్రామానికి చెందిన సందు గిడ్డమ్మ(50) అనే మహిళ చీమల కోసం తెచ్చుకున్న మందును కలుపుకొని త్రాగి ఆత్మహత్య చేసుకొని ఆదివారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేది. 28వ తారీఖున ఇంట్లో ఎవరు లేని సమయంలో జీవితంపై విరక్తి చెంది చీమల నివారణ కోసం తెచ్చుకున్న మందును నీళ్లలో కలుపుకొని త్రాగినది. కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చే సరికి అపస్మారక స్థితిలో ఉండగా స్థితిలో ఉండగా చికిత్స నిమిత్తండోన్‌కు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలు జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక ఆదివారం మృతి చెందింది. కుమారుడు సందు వెంకటరమణ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ ఖాజావలీ తెలిపారు.

# రైల్వే ఆధునీకరణ పనులు ఏవరి కోసం?

**నంద్యాల, జూన్ 30, ప్రభాతవార్తప్రతినిధిః** నంద్యాల రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు ఏవరి కోసం చేస్తున్నారనే ప్రశ్న తలెత్తుతుంది. నంద్యాల రైల్వేస్టేషన్ అభివృద్ధికి కేంద్రప్రభుత్వం సుమారు రూ.20 కోట్లు మంజూరు చేసి వివిధ పనులు చేస్తున్నారు. ఆధునీకరణ పనుల్లో భాగంగా నంద్యాల రైల్వేస్టేషన్‌కు పట్టణంనుండి వచ్చే ప్రధాన ద్వారం నందు నూనెపల్లె, మూలసాగరం వైపు వెళ్లె 40 అడుగుల ప్రధాన రహదారికి ప్రత్యామ్నాయంగా తూర్పువైపు ఎవి అపార్టుమెంట్ రోడ్డు నుంచి పరమట మూలసాగరం రోడ్డు వరకు సుమారు కిలోమీటరు 30 అడుగుల కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టారు. పట్టణ జనాభా వాహనాల సంఖ్య పెరుగుదల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని పాత 40 అడుగుల రోడ్డు సరిపోవడం లేదు. ఈరోడ్డును 80 అడుగులకుపెంచి రైల్వేప్రయాణికుల కష్టాలు తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతుంటే అవి పట్టించుకొని రైల్వేశాఖఅధికారులు పాత రోడ్డుకు పట్టణం వైపు కొద్దిదూరంలో కొత్త రోడ్డు నిర్మాణం మాత్రం 30 అడుగుల వెడల్పుతో వేయడం ఏమిటని రైల్వేఅధికారులను పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నంద్యాలపట్టణం నుండి వచ్చే ఉత్తర ప్రధానద్వారం ప్రాధాన్యతను తగ్గించి దక్షణం వైపు రైల్వేద్వారం అబివృద్ధి చేసుకొని తన అసుపత్రులు, హోటల్ వ్యాపారం అభివృద్ధి చేసుకునేందుకు మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందెడ్డి ప్రయత్నం చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఇందులో భాగమే 40 అడుగుల రోడ్డు కాకుండా 30 అడుగులకు తగ్గించి కొత్తరోడ్డు నిర్మాణం చేస్తున్నారన్న విమర్శలున్నాయి. వెంటనే రైల్వేస్టేషన్ ముందు కొత్తగా వేస్తున్న 30 అడుగుల రోడ్డు పనులను నిలుపుదల చేసి పట్టణ రైల్వే ప్రయాణికుల భవిష్యత్తు అవసరాల దృష్ట్యా స్టేషన్ ముందు ఆర్చీ వంద అడుగుల సర్కిల్, 60 అడుగుల కొత్తరోడ్డు పనులు చేయాలని కోరుతున్నారు. వివిధ ప్రాంతాల నుండి నంద్యాల రైల్వే స్టేషన్‌కు వ్యాగన్ల ద్వారా పిడిఎఫ్ బియ్యం వచ్చి స్టేషన్ నుంచి స్టేషన్‌కు ఎదురుగా ఉన్నకేంద్ర గిడ్డంగుల గోదాములకు లారీలలో తరలించేందుకు ఈకొత్తగా వేస్తున్న 30 అడుగుల రోడ్డు ప్రధానం అంటున్న రైల్వే అధికారులు ప్రస్తుతం రైల్వేస్టేషన్ ప్రధాన ఆర్చీముందు నూనెపల్లె, మూలసాగరం రోడ్డుకు బదులు ఆటోలు, రైల్వే ప్రయాణీకులు, భారీ వాహనాలకు కూడ భవిష్యత్తులో 30 అడుగుల రోడ్డు అంటున్న రైల్వే అధికారులు



# కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దు

- మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి



**చాగలమర్రి, జూన్ 30, ప్రభాతవార్త:** గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో వైసీపీ నాయకుడు జింకల దస్తగిరి కుమారుడు రిసెప్షన్ వేడుకలకు, స్థానిక చాగలమర్రి పట్టణంలోని వైసీపీ నాయకుడు వలిసాగారి షరీఫ్ మనువళ్ల ఒడుగుల మహోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం ఎవరికి శాశ్వతం కాదని కొన్ని రోజులు అధికారంలో ఉండవచ్చు కొన్ని రోజులు అధికారం ఇంకొకరి ఉండవచ్చు అంతమాత్రాన అధైర్యపడాల్సిన పనిలేదని తాలుకాలో ఉంటూ ప్రజా సమస్యల పై పోరాటం సాగిస్తూనే నాయకులు, కార్యకర్తలకు అండగా నిలుస్తామన్నారు. గతంలో తమ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అందించారని ప్రజలు వాటిని విశ్వసించకపోవడం వల్లనే తమ పార్టీ ఓటమిపాలైందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మధ్య తిరుగుతూ మళ్లీ అధికారాన్ని కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యవర్గ సభ్యుడు షేక్ బాబులాల్, మండల అధ్యక్షులు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్, మండల అధ్యక్షులు ముల్లా రఫి, వలిసాగారి రఫి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుండూరు వెంకటరమణ, నీటిసంఘం అధ్యక్షులు శేషరమేష్, రహిమాన్, చాంద్‌బాషా, ఎంపిటిసి వెంకటరాముడు, సుబ్బరాయుడు, గణేష్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు దస్తగిరి, సర్పంచ్ గోవిందయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌శాఖలో అంకితభావంతో సేవలు

- 10 మంది ఎస్ఐలు పదవీ విరమణ

**నంద్యాల క్రైం, జూన్ 30, ప్రభాతవార్తః** పోలీస్‌శాఖలో అంకితభావంతో మంచిసేవలు అందించారని విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఎక్కడా రాజీ పడకుండా ఉద్యోగ బాధ్యతలు చక్కగా నిర్వహించారని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో 10 మంది ఎస్ఐలు పదవీ విరమణ పొందిన నేపద్యంలో అత్మీయ వీడ్కోలు సభను నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వరకు పోలీస్ డిపార్టుమెంట్‌లో పనిచేయడం అనేది చాల గొప్పవిషయమన్నారు. ఈ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉంటారని వారి వద్ద నుండి కొత్తగా పోలీస్ డిపార్టుమెంట్‌లో చేరిన వారు పాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పోలీస్ డిపార్టులో కానిస్టేబుల్‌గా ఎంపిక కాబడి ఎస్ఐ స్థాయివరకు చేరుకోవడంలో కష్టాలతో పాటు మీ యొక్క జీవిత భాగస్వామి సహకారం ఎంతో గొప్పదని అభినందించారు. అంతేకాక ప్రస్తుతం రిటైర్డు అవుతున్న వారియొక్క పిల్లలు మంచిస్థాయిలో ఉండడం అనేది సంతోషించదగ్గ విషయమన్నారు. జీవితాంతం మీ కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆదేవున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. మీకు అవసరమయినప్పుడు తప్పనిసరిగా నన్నుగానీ ఇతర అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్, సిఐలు నరసింహులు, రిజర్వు ఇన్‌స్పెక్టరు, సిఐ మంజునాథ్‌రెడ్డి, ఆర్ఐలు హర్షవర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

